19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### -జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 2:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## వైఎస్సార్ పాలన స్వర్ణయుగం





◆వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు
◆నాడు ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 2:** వైఎస్సార్ పాలన స్వర్ణయుగమని, వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, నాడు ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రవేశపెట్టి నిరుపేదలకు ఉన్నత, సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకవచ్చారని, ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల్లో లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించి, నిరుపేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు. సామాజికంగా వెనకబడిన ముస్లింలకు -2లో

## జర్నలిస్టుల ఐక్యతే మన బలం

◆తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ( టిడబ్ల్యూజెఎఫ్ ) జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ హామీ









**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్, 02:** 'టిడబ్ల్యూజెఎఫ్' యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన ఎండి ఇమ్రాన్ ను..నూతనంగా కోరుట్లలో ఆవిర్భవించిన 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'తరపున ఆహ్వానించి గౌరవంగా సత్కరించుకుంది.సభ్యులకు ఏ సమస్య వచ్చినా తానే అండగా ఉంటానని అధ్యక్షుడు ఇమ్రాన్ హామీ ఇచ్చారు. మంగళవారం రాత్రి 'ఫ్రెండ్లీ ప్రెస్క్లబ్'లో సభ్యులతో మాట్లాడిన ఆయన'సామాజిక సమస్యలను కేవలం వార్తలుగా మలచడం కాదు, ప్రజల సమస్యలకు పరిష్కారం దొరికేలా ప్రభుత్వానికి వారధిగా నిలవాల్సిన అవసరముందన్నారు. మనందరం ఐక్యంగా ఉంటేనే మీడియా శక్తి మరింత పెరుగుతుంద'ని పిలుపునిచ్చారు.

**'ప్రెస్ క్లబ్' ప్రాధాన్యం**

జిల్లా స్థాయిలో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఓ వేదికగా మాత్రమే కాకుండా, సమస్యల పరిష్కారానికి ఆశ్రయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒకరి సమస్య అందరికీ సమస్య అన్న భావనతో వ్యవహరిస్తేనే జర్నలిస్టు వర్గం గౌరవం కాపాడబడుతుందని గుర్తు చేశారు.

**యూనియన్ ఐక్యతే పాత్రికేయులకు రక్షణ**

జర్నలిస్టు యూనియన్ల చరిత్రలో ఎప్పుడైనా నిరూపితమైన విషయం ఒక్కటే ఐక్యత. వేతనాలు, భద్రత, పత్రికా స్వేచ్ఛ, వృత్తి గౌరవం వంటి అంశాల్లో కలిసికట్టుగా పోరాడినప్పుడే జర్నలిస్టులకు న్యాయం దక్కిందని ఇమ్రాన్ గుర్తుచేశారు.వీలైనంత వరకు విభేదాలు రాకుండా -2లో

## సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
◆ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి
◆విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి
◆నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 02 :** విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించా లని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు. పాఠాలు బోధిస్తూ.. .ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవ డం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు.

**భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మతు చేయించాలి...**

విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, -2లో

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు





◆ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి
◆జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లిలలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ కోరుట్ల / మెట్ పల్లి, సెప్టెంబర్ 2:** గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతా ల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహిం చుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌక ర్యార్థం గణేష్ నిమజ్జమం సుల భంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతా ల్లో బారికేడింగ్‌ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్ల ను, విగ్రహాల నిమజ్జనానికి -2లో

# వైఎస్సార్ పాలన స్వర్ణయుగం

**మొదటి పేజీ తరువాయి....** 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించారని, 108, 104 పథకాలతో లక్షలాది మందికి ప్రాణదానం చేశారని, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంలో వై ఎస్ ఆర్ కృషి ఎనలేనిదన్నారు. సకాలంలో పంట రుణాలు చెల్లించిన వారికి 5000 ప్రోత్సాహం అందించారని,రైతులకు భారం లేకుండా కల్లం వద్ద మద్దతు ధర అందించారన్నారు. వై ఎస్ సేవలు చరిత్రలో నిలిచిపోయాయని, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ఉచిత విద్యా, ఉచిత వైద్యం అమలు చేసిన ఘనత వైఎస్సార్‌దనిరేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగించారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపుకు వైఎస్సార్ దూరదృష్టికి నిదర్శనమని, హైదరాబాద్ కు మణికంఠంగా ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్ కు రూపకల్పన చేశారన్నారు. హైదరాబాద్ లో ఐటీ ఏర్పాటు చేశారని, సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధికి మూలం రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానమని, చేవెళ్ల ప్రాణహిత ఎల్లంపల్లి ప్రాజెక్ట్, వరద కాలువ, మిడ్ మానేరు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారన్నారు. జగిత్యాలలో పల్లె బాట చేపట్టి, 25 కోట్లు కేటాయించారని, జగిత్యాల అభివృద్ధికి రాజశేఖర్ రెడ్డి సహకారం అందించారని, ఇల్లు లేని నిరుపేదలకు నుకపల్లి లో భూ సేకరణ చేపట్టి, 4000 ఇళ్లు మంజూరు చేసిన ఘనత వైఎస్సార్ దన్నారు. ఉద్యోగాల భర్తీ తో పాటు నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించారని, జగిత్యాల దాహార్తి తీర్చేందుకు 25 కోట్లు మంజూరు చేశారని, కేవలం 200 లకే నల్లా కనెక్షన్ అందించారన్నారు. రాజశేఖర్ రెడ్డి మృతి భారత దేశానికి తీరని లోటు, తనకు వ్యక్తిగతంగా పూడ్చలేని లోటని అన్నారు. కాంగ్రెస్ నాయకులతో పాటు దేశం మొత్తం రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు తెలుసుకుంటు పరిష్కరించారన్నారు. ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేసి ఉంటే, కాళేశ్వరం సమస్య ఉత్పన్నం అయ్యేది కాదని, వైఎస్సాఆర్ ప్రారంభించిన తుమ్మడి హేట్టి వద్ద 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజ్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపట్టి, ఎల్లంపల్లి నీరు తరలించడమే ఆయనకు నిజమైన నివాళులని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆలోచన విధానానికి అనుగుణంగా తెలంగాణ ప్రజల, రైతుల సంక్షేమం కోసం చివరి వరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, కల్లెపల్లి దుర్గయ్య, గుండా మధు, రాధాకిషన్, ముకస్సర్ అలీ నేహాల్, రియాజ్, మహిపాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఐక్యతే మన బలం

**మొదటి పేజీ తరువాయి...**కలిసికట్టుగా ఉండాలని..అనివార్యంగా అలాంటి పరిస్థితులు ఎదురైతే వాటిని పక్కన పెట్టి ఒకే గళంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

**ప్రజల గళమే మీడియా**

ప్రజల సమస్యలను ప్రతిబింబించడం మీడియా వృత్తి కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 'పల్లె రైతు సమస్య నుంచి పట్టణ అభివృద్ధి లోపాల వరకు మీడియా చూపించిన ప్రతీ అంశం సమాజాన్ని కదిలించి ప్రభుత్వాన్ని కదిలించగలద'ని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు కోటగిరి. దశ రథం, రాగం రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సంజీవ్ రావు, జిల్లా కార్యదర్శి రవీందర్ రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ మహ్మద్ ముబీన్,'ఫ్రెండ్లీ ప్రెస్‌క్లబ్' గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య, గౌరవాధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, మహ్మద్ జాకీర్ హుస్సేన్ లతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

**మొదటి పేజీ తరువాయి...**బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయిం చాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

**15 రోజుల్లో మళ్లీ వస్తా..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి....** సరిపోయేలా తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జ నం సమయంలో రద్దీని నియం త్రించ డం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హైమాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డ వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా సంసిద్ధంగా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 2 :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. మంగళవారం ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మున్సిపల్, విద్యాశాఖ సౌజన్యంతో ధర్మపురి ప్రభుత్వ పాఠశాలలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. చెట్లు లేకుండా భవిష్యత్తులో ఆక్సిజన్ కూడా కొనుగోలు చేయాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 2 :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం - 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్ మొక్కలు నాటడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మార్కండేయ వీధి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా మనిషికి ఒక మొక్క నినాదంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ,ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.పిల్లలు అమ్మ పేరుతో మొక్కలు నాటాలి,అలాగే అమ్మ పిల్లల కోసం రెండు మొక్కలు నాటితే తెలంగాణ రాష్ట్రం ఆకుపచ్చగా మారుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలన్న పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,డి.ఈసురేష్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టును ప్రదర్శించిన గ్రామ కార్యదర్శి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామ పంచాయతీ యొక్క ఓటర్ లిస్టును గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ మంగళవారం ప్రదర్శించారు. గుండారం మరియు దాని ఆమ్లెట్ గ్రామమైన రాజాపూర్ గ్రామాల్లో ఇంచుమించు 2600 పైచిలుకు ఓటర్లు ఉన్నారు. గుండారంలో మొత్తం పది వార్డులు గా విభజించారు. ఈ ప్రదర్శనలో మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ ,బోయిని బాలకృష్ణ , వడ్లకొండ శంకర్, ఆకుల రమేష్, ఆకుల నరేష్ తో పాటు కార్యవర్గ భీమరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి కళోత్సవాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 2 :** కళ ఉత్సవ్ 2025 లో భాగంగా జిల్లా వివిధ మండలాల్లో 12 అంశాల్లో జరిగిన పోటీలలో ఎంపిక చేసిన 200 మంది విద్యార్థిని విదార్థులు జిల్లా స్థాయిలో జరిగిన కళోత్సవ్ పోటీలకు ఎంపిక చేశారు.జిల్లా స్థాయిలో ఎంపిక కొరకు మూడు రోజులు జడ్పీహెచ్ఎస్ ధరూర్ మరియు టీచర్స్ భవన్ లో పోటీలు నిర్వహించారు. మూడు రోజులు జరిగిన పోటీల లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలను జిల్లా విద్యాధికారి కే.రాము ప్రారంభించారు. విధ్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రాజేష్,మహేష్ జడ్పీహెచ్ఎస్ ధరూర్ పీజీ హెచ్ ఎం అమర్ నాథ్ రెడ్డి పాలొన్నారు . వివిధ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అక్కినపెల్లి సతీష్,ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్,అల్లే లక్ష్మణ్, మండలోజు వేణు లు వ్యవహరించారు.

# అన్నదాతకు హరిగోస..! పంటల రక్షణకు తప్పనితిప్పలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** రైతులు రాత్రింబ వళ్లు కష్టపడి పంట పండించడం ఒక ఎత్తయితే.దానిని కోతుల నుంచి కాపాడటం మరో ఎత్తుగా మారింది.కోతుల బెడదతో రైతులు చేను వద్దే ఉంటున్నారు.మందల (సుమారు 200-300 కోతులు)కొద్దీ వస్తున్న కోతులు.. మూడు నెలలపాటు కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను మూడు నిమిషాల్లో ధ్వంసం చేస్తున్నాయి.వాటిని తరిమేందుకు రైతులు చేయని ప్రయత్నమంటూ లేదు.జగిత్యాల జిల్లాలోని కొందరు రైతులు సోలార్ కంచెలు ఏర్పాటు చేయగా,మరికొందరు చేనుచుట్టూ ఉన్న చెట్లకు మైక్లు ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు కుక్కలను చేల వద్దే కట్టేస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ,ఇబ్రహింపట్నం, అమ్మకపెట్,ఎర్రపుర్, కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో రైతులు మెక్కజోన్న, సోయభిన్,వరి,పసుపు తదితర పంటలను సెద్యం చేశారు.ప్రస్తుతం మొక్కజొన్న,సోయాబీన్ పంట చేతికి రావడంతో కోతులు పందులు రామచిలకలు,పిట్టెల బెడద ఎక్కువగా ఉన్న, రైతులు విష్వ ప్రయత్నం చేసి పంటల రక్షణకు ప్రయత్నాలు చేస్తున్న అన్నదాతకు హరిగోస తప్పట్లేదు.



**మొక్కజొన్న సాగుకు భయం..**

జిల్లాలో తొలకరి వర్షాలు కురవగానే పెసర,మొక్కజొన్న, వేరుశెనగ వంటి పంటలు వేసేవారు.కొంతకాలంగా కోతుల బెడద అధికం కావడం తో వేరుశెనగ, పెసర సాగు తగ్గించారు. మెక్కజోన్న వేల ఎకరాలకుపైగా వేశారు .మొక్క గింజ దశకు చేరుకున్నతర్వాత ఓ వైపు రామచిలుకల బెడద,మరోవైపు అడవిపందుల బెడద, ఇప్పుడు కోతుల బెడద రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.మక్కపంట వేయాలంటేనే రైతులు భయపడే పరిస్థితిలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

**తినేది తక్కువ..ధ్వంసం చేసేది ఎక్కువ..**

కోతి చేనులోకి వచ్చి ఒకట్రెండు కంకులు తింటే రైతుకు నష్టం ఏమీ ఉండదు.కానీ, గుంపులుగా వచ్చి చేతికి అందిన కంకి బూరు తీసి చూస్తుంటాయి.అందులో గింజలు లేకుంటే మొత్తం కర్రలను చీరేస్తాయి.తొలుత కొరికి వేస్తుంటాయి.పంటను ఇష్టం వచ్చినట్లు తొక్కుతుంటాయి.మక్కలో అంతరపంటగా పసుపు వేసిన రైతులైతే ఏడ్వని రోజు లేదు. మొక్కజొన్న గింజకు వచ్చిన తర్వాత రైతులు ఉదయం, సాయంత్రం కాపాలాకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. వారి చేతిలోకర్ర లేకపోతే కోతులు దాడి చేసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కోతుల బారినపడి చాలామంది గాయాలపాలయ్యారు.

**వానరాలను ఎదుర్కొనేందుకు తంటాలు..**

చాలా గ్రామాల్లో రైతులు చేల నుంచి కోతులను తరిమేందుకు రూ.50 వేల వరకు ఖర్చుపెట్టి సోలార్ కంచెలు ఏర్పాటు చేస్తున్నారు.అయితే, సోలార్ కంచెల పైనుంచి కూడాకోతులు చేలలో దుంకుతున్నాయి.దీనికితోడు,కోతులను తరిమేందుకు కొందరు అన్నదాతలు కుక్కలను పెంచుతున్నారు.కోతులు కనబడగానే కుక్కలు వెంటపడి పరిగెత్తిస్తున్నాయి.అలాగే, మరికొందరు సెల్ఫోన్లలో కుక్కల అరుపులను రికార్డు చేసి, చేలలోని చెట్లకు మైక్‌లు కట్టి అందులో మోగిస్తూ..కోతులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉంటే కుక్కలు, సోలార్ కంచెలు పెట్టుకోలేని రైతులు మొక్కజొన్న చేల చుట్టూవలలు ఏర్పాటు చేసుకుంటున్నారు.మరికొన్ని ప్రాంతాల్లో కోతులు వచ్చినప్పుడు టపాకాయలు పేల్చినా వాటిని అదుపుచేయడం కష్టంగా మారుతోంది. పంటలను కోతుల బారి నుండి కాపాడేలా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలని, ప్రభుత్వం ఆలోచనలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**నెల రోజులు గా పంట రక్షణ కు కాపలా**

**బోద్దు గణేష్ .....రైతు**



మొక్కజొన్న పంట వేసిన నెలరోజులనుంచి కోతులు రాకుండా ప్రతి నిత్యం పంటచేనుకు కాపాలా ఉంటున్నం.పంట చెతికీ వచ్చింది. మరో10రోజుల కాపాలా ఉండాల్సిన పరిస్థితి ఉంది చెతికీ వచ్చిన పంట చెజారిపోతుంది

**మెక్కజోన్న పంట ధ్వంసం**

**కట్కం చిన్న లింగన్న... రైతు**



వ్యవసాయ క్షేత్రాలలో కోతులతో మొక్కజొన్న పంట ధ్వంసమైంది. ఉదయం,సాయంత్రం అని కాకుండా రోజంతా కాపాలా ఉంటున్న. పంట చేతికి వచ్చే వరకు మాకు కష్టంగానే ఉంది.

## సెప్టెంబర్ 10న మండల పాఠశాలల క్రీడలు



**-ఇబ్రహీంపట్నం మండల విద్యదికారి బండారి మధు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** సెప్టెంబర్ 10 న మండలం లోని ప్రభుత్వ పాఠశాలల క్రిడలు నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం మండల విద్యదికారి బండారి మధు పెర్కొన్నారు. మంగళవారం మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం ఎంఆర్ సి భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 10వ తేదీన అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 11వ తేదీన అండర్ 14 ,అండర్ 17 బాలికలకు కబడ్డీ ,కోకో ,వాలీబాల్ పోటీలు 12వ తేదీన అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ క్రీడలు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2012 తర్వాత జన్మించిన వారు అండర్ 17లో పాల్గొనే విద్యార్థులకు 01-01-2009 తర్వాత జన్మించిన వారు జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.మిగతా వివరాలకు రాజు పిడి 9441183035,రవి పిడి 9490683248 ను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రాజన్న, వర్షకొండ పిడి పి అనిత, కేజీబీవీ పిఈటి సిహెచ్ సరిత,పి ఈ టి , పి.డిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుట్రలను చేస్తుదని ఆరోపిస్తు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం చేశారు.పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల ధశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు ఇందిరమ్మ చౌక్ వద్ద రోడ్డు బైఠాయించి నిరసన తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతు తెలంగాణ రైతుల జీవనాధారం అయిన కాళేశ్వరం ప్రాజెక్టును విఫలమైందని చూపడం కాంగ్రెస్ కుట్రలో భాగమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ రైతుల యూరియా సమస్యలను మరిపించడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పైన సీబీఐ ధర్యప్తుకు తెరలేపారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమష్టిగా పిసి ఘోష్ కమిషన్ వేశారని, ప్రజాకోర్టులో ధర్మం గెలుస్తుందని వాక్యనించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి, పార్టీ నాయకులు నేమురి సత్యనారాయణ, కంఠం రమేష్, జాజల జగన్ రావు,దోంతుల తుక్కరాం, సున్నం సత్యం, అసతి పెద్ద రాజం,బట్టు రాజశేఖర్, నేమురి నరేష్, నల్ల తిరుపతి రెడ్డి, దోమకొండ చిన్న రాజం,పుప్పాల నర్సయ్య,రెబ్బటీ రాజేంధర్,మామిడి సురేష్ రెడ్డి, కోప్పెల శ్రీనివాస్, దాసరి చిన్న రాజం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయ పరుస్తూ ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి దేశానికే ఆదర్శ పాలన అందించారని. ప్రజల పట్ల ఆయనకున్న మమకారం,నిస్వార్థ సేవ ఎప్పటికీ మరువలేనివని వాక్యనించారు.నివాళులు అర్పించిన వారిలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ కనక దినేష్, తిమ్మాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, దాసరి మోహన్, కల్లెం శ్రీను, పిట్టల వెంకటేష్,ముక్కెర శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## విదేశాలలో గణేష్ నిమజ్జనం

**-గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు**

**-ప్రత్యేక పూజలు నిర్వహించి,సమీపంలోని బిచ్‌లలో నిమజ్జనం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** వినాయక నవరాత్రి ఉత్సవాలు విదేశాలలో సైతం ఘణంగ నిర్వహించారు. ఈసందర్భంగా గణనాథులను ఎర్పాటు చేసుకోని ప్రత్యేక ప్రజలు నిర్వహించారు.మంగళవారం వినాయక నిమజ్జనం అమెరికా, సింగపూర్, దుబాయ్, అబుదాబి,మస్కట్, ప్యారిస్,ఓమన్ ,ఇజ్రాయెల్ దేశాలలో ప్రవస భారతీయులు వినాయకులను అకామిడేషన్లో, ఆఫీసులలో ఎర్పాటు చేసుకోని సాంప్రదాయపదంగా ప్రత్యేక పుజలు నిర్వహించి.హిందూ సాంప్రదాయలను గౌరవం గా విదేశియులు సైతం చిందులు చేస్తు బిచ్ లలో నిమజ్జనం చేశారు.

## ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి జగిత్యాల సెప్టెంబర్ 2 :** జగిత్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు సట్ట సతీష్ ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారి 54వ జన్మదిన సందర్భంగా స్థానిక ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు ఒక రోజు భోజనాన్ని అందించారు., అనంతరం చిన్నారులకు బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నాయకులు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేనకులు సట్ట సతీష్, శేఖర్ ( చింటూ),కాచం గణేష్,మానాల నటరాజ్ ,గుడిసె లవ్‌కుమార్,గుగ్గిల శివ కుమార్, వురేడి శ్రీకాంత్, అనంతుల సతీష్, బెజ్జారపు శివకుమార్,కటకం సురేష్,కస ప్రణయ్,బింగి నవీన్,గుండేటి సాయి కృష్ణ,జోగ కళ్యాణ్,గంగారెడ్డి, ముత్యమ్ హరీష్ మరియు తదితరులు జనసేనకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమీషన్ నివేదికపై బిఆర్ఎస్ నిరసన





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 02 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ కుట్రపూరిత చర్యలకు నిరసనగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్,ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ లు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరి తంగా బిఆర్ఎస్ పార్టీని దెబ్బ తీయాలానే ఉద్దేశంతో కమిషన్ వేసి సిబిఐ విచారణకు ఆదేశిం సించిదని,కాంగ్రెస్ కుట్రను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుం డా బిఆర్ఎస్ పై కుట్రలు చేస్తుం దని ఆరోపించారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జూపాక కుమార్, పెద్దూరి భరత్ రంగు తిరుపతి,మూగలసత్యం,కొప్పుల సురేష్, ముల్కల్ల గంగా రాం,గుండ జగదీశ్వర్, బందెల రాజేష్,మేరుగు అశోక్,బందెల నర్సయ్య,మహేష్,సుధాకర్ రావు, శివ రాజం,రాజేశ్వర్ రెడ్డి,పితాంబా గ్రావు, శేఖర్,లింగయ్య పాల్గొన్నారు.

# గణేశమండపాల్లో బిజెపి నాయకుల పూజలు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, సెప్టెంబర్ 02 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రం దుబ్బలవాడ, రాజక్కపల్లి,శాఖాపూర్, మొక్క ట్రావుపేట,పైడిపల్లి గ్రామాల్లోని గణేష్ మండపాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాంసుధాకర్ తోపాటు మండల నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించా రు. గణేష్ మండపాల నిర్వాహ కులకు తోచిన ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్, ధర్మపురి నియోజకవర్గ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం, కో కన్వీనర్ బండారి లక్ష్మణ్,జిల్లా కార్యదర్శి లవన్, స్వచ్ఛ భారత్ మాజీ కన్వీనర్ మంచి రాజేష్, ధర్మపురి టౌన్ అధ్యక్షులు గాజు భాస్కర్, సీనియర్ నాయకులు పారువెల్లి జీవన్రావు,సంఘ వెంకటగిరి,కరిడే చక్రపాణి,కోస మహేష్,గుమ్ముల సతీష్, బండారి రాజేందర్,గుమ్ముల రమేష్, కన్నవేణి తిరుపతి,ఎనగందుల తిరుపతి, తనుగుల సుధాకర్,ధనిశెట్టి సత్యనారాయణ,దశముకు శివన్న, పతిపాక శంకరయ్య, శాతర్ల సుమన్,శాతర్ల శేఖర్,పత్తిపాక సత్తయ్య,కొల్లూరి జితేందర్,పత్తిపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళ కన్వీనర్‌గా రజిని



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 2 :** బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కన్వీనర్ గా జగిత్యాలకు చెందిన దాసరి రజిని నియమితులయ్యారు. మంగళవారం హైద్రాబాద్లో బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ బిసి మహిళల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని, తన నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పొన్నం అశోక్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 2 :** టీపీసీసీ లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడులను జగిత్యాల జిల్లా టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ కార్యాలయంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటి జగదీశ్వర్, బండ భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మొహమ్మద్ సలీం, లీగల్ సెల్ న్యాయవాదులు రవీందర్ నర్సయ్య మహేష్, దిలీప్, మహేష్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 2 :** కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న ఆరోపణలు, కుట్రలపై బిఆర్ఎస్ నాయకులు కోరుట్లలో తీవ్రంగా మండిపడ్డారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు కోరుట్ల బస్టాండ్ రోడ్డుపై నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాధారమని, ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలు పచ్చదనంతో నిండాయి. అలాంటి ప్రాజెక్టును విఫలమని చూపించడం సీఎం రేవంత్ రెడ్డి కుట్ర అన్నారు. కేవలం కాళేశ్వరం రెండు పిల్లర్లు కుంగిపోయాయన్న కారణంతోనే కమిషన్ పెట్టడం అన్యాయం అని అన్నారు. ఎల్ అండ్ టి సంస్థే 200 కోట్లతో రిపేర్ చేసేందుకు ముందుకొచ్చినా, దాన్ని అడ్డుకోవడం వెనుక రాజకీయ కక్ష ఉందని ఆరోపించారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి అంటూ ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, గోదావరి జలాలను ఆంధ్రకు అప్పగించే ప్రయత్నమే ఈ కుట్రల వెనుక ఉన్నదని నుండిపడ్డారు. కేసీఆర్పైఎన్ని కమిషన్లు పెట్టినా, ఎన్ని కేసులు పెట్టినా చివరికి సత్యం, ధర్మమే గెలుస్తాయన్నారు. ప్రజల కోర్టులో కాంగ్రెస్ బిజెపి కుట్రలకు శిక్ష తప్పదన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4వ వార్డులో పర్యటించిన కమిషనర్ రవీందర్ గౌడ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 02 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ జి. రవీందర్ మంగళవారం పట్టణంలోని 4వ వార్డు మోమిన్‌పురా ప్రాంతంలో స్వచ్ఛత, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. స్థానిక పర్యటన సందర్భంగా వార్డు ఇంచార్జ్‌తో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 4వ వార్డు ఇంచార్జ్, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, డ్రైనేజీ మూసివేత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా, గణేష్ నిమజ్జనం ఈ వార్డులోనే జరుగుతుందని, అందుకు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చేందుకు ఇప్పటికే ప్రత్యేక సమావేశం నిర్వహించామని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ గౌడ్ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, విజయ్, వార్డు ప్రజలు, ఎంఐఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు రాజశేఖర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి తాజామాజీ ఉపసర్పంచ్, బిఆర్ ఎస్ పార్టీ యువనాయకుడు బట్టు రాజశేఖర్ జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ నాయకులు,వివిధ గ్రామల యువకులు వేరు వేరుగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌లు కోసి పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అయా గ్రామల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కలసిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (02) :** జగిత్యాల జిల్లా కేంద్రం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని మంగళవారం ఇబ్రహింపట్నం మండలం డబ్బ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి అత్యంత సన్నిహితులు దేశెట్టి జివన్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్ మర్యాద పుర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మండల అభివృద్ధి సమాచారం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తిరును అడిగి తెలుసుకున్నారు.

## వినాయక స్వామికి సువర్ణ పుష్పాభిషేకం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 2 :** మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రక్త చందనాభిషేకం,సువర్ణ పుష్పార్చన చండీ హొూమం కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు, పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దొంతుల లక్ష్మీనారాయణ రాజమణి, దొంతుల సంతోష్ స్వాతి, మంచాల రాజేష్ నవిత, కొత్త నవీన్ సమత, చిలిమిల్లి శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో**



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 02 :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాలు మేరకు వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జమ్మికుంట రహదారిపై ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాళేశ్వరం నీళ్ళతో తెలంగాణలో బీడులువరిన భూములను పచ్చని పంటలతో ప్రతి పల్లెను సస్యశ్యామలం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నీ కక్ష సాధింపు చర్యలతో కావాలని,కాళేశ్వరం ప్రాజెక్ట్ లోపాలను చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను కేసుల్లో ఇరికిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఒక గోష్ కమిషన్ కేసీఆర్ బధనాలు చేయాలని చూస్తున్నదని అన్నారు.ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ఆనవాలను చెరిపేయలేరు.తెలంగాణ ప్రజ గుండెల్లో కెసిఆర్ ఉన్నాడని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ని జిల్లా పెట్టాలని సిబిఐ కి కాళేశ్వరం కేసును అప్పగించడం సిగ్గుచేటు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతులకు గోస తప్పడం లేదని,గత ప్రభుత్వంలో ఇప్పుడు రైతులు హీరో కోసం రోడ్డుపైకి వచ్చిన దాఖలు లేవని అన్నారు.కెసిఆర్ కి మద్దతుగా తెలంగాణ ప్రజలు ఉన్నారని హెచ్చరించారు.ముందు చూపుతో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ప్రాజెక్ట్ నిర్మాణాన్ని జీర్ణించుకోలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర నాయకులతో తొత్తుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు వాల బాలకిషన్ రావు,మునిపట్ల తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి,మాడ సాధవ రెడ్డి, రాయిశెట్టి లత, నీల కుమారస్వామి, పోతుల నరసయ్య, మర్రి స్వామి,వోరెం భాను చందర్, మహేష్ గౌడ్, కాసర్ల సుధాకర్,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

**-సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 02 :** గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది.అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది. ఆర్థిక సహాయం అందించి..భరోసా కల్పించి.. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు.ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదుశాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ.ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

**పశువుల యజమానులకు...**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు,ప్రవీణ్ గౌడ్‌కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ.లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కోమిరిశెట్టి విజయ, షేక్ సాబేరా బేగం, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ మారుతీ రెడ్డి, సుజాత, ఎంపీడీవో,శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పరుస హనుమాన్లు,సద్ది లక్ష్మారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, గిరిధర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, పడిగెల రవీంధర్, రాజేందర్, శ్రీపాల్ రెడ్డి, మేండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చా గౌడ్, బాపురెడ్డి, దేవేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు, ఏ ఎం సి డైరెక్టర్ అజాం,గరిగంటి రాజనర్సు , రాజా గౌడు ఆర్ లచ్చయ్య,తిరుపతి గౌడ్,తదితరులు పాల్గొన్నారు,

# ప్రజల గుండెల్లో నుండి కేసీఆర్‌ను చెరిపేయలేరు

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస**

**-హుజురాబాద్లో.. బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో విజయవంతం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, సెప్టెంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా..కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్ ను ప్రజల గుండెల్లోనుండి తీసివేయలేరని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణులు స్థానిక పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ధర్నా రాస్తారోకో నిర్వహించాయి.అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి రైతులకు సరిపోయినంత యూరియా సరఫరా చేయాలని తహసీల్దార్ కనుకయ్యకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా,రాస్తారోకోతో చాలా సేపు వాహనాలు నిలిచిపోయాయి.అనంతరం బండ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్‌ను బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తోందని మండి పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి కమిషన్ల పేరిట కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కుట్ర చేస్తోందని విమర్శించారు.ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజల గుండెల్లో నుండి కేసీఆర్‌ను దూరం చేయడం ఎవరి తరంకాదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. వ్యవసాయాన్ని దండగ అన్న నుంచి పండగలా మార్చారని కొనియాడారు. కెసిఆర్ మీద ఎన్ని కేసులు,కమిషన్లు వేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం యూరియా ఇచ్చే సత్తా కూడా లేదని, ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి రైతన్నలు ఎదురుచూడాల్సిన దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ గందె రాధిక, శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు,తాళ్లపల్లి శ్రీనివాస్,కొండ్ర నరేష్,ఉమా మహేశ్వర్,ప్రతాప మంజుల కృష్ణ, కుమార్,ఇమ్రాన్ మహిళా నాయకురాలు శిరీష, కొయ్యడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి... మాజీ ఉపసర్పంచ్



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 02 :** మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన సానగొండ బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. బుచ్చవ్వ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనిల్‌గౌడ్ వెంట పోతుగంటి సంపత్, అసోద అంజయ్య, సానగోండ నరసింహ స్వామి,కొలకాని సాయిలు, బీనపల్లి శ్రీనివాస్, మార్క సారయ్య,గీకురు రాములు,సానగోండ సది,కోహెడ రాములు, మాచర్ల నర్సయ్య,దుర్గం మధునయ్య,అలువాల కనకరాజేశం,కోహెడ సమ్మయ్య, సానగొండ హరీష్ ,తదితరులు ఉన్నారు.

## మూడు గ్రామాల రైతులకు యూరియా పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 2 :** పాలకుర్తి మండలంలోని మూడు గ్రామాల్లో యూరియా సరఫరా చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు.గ్రామాల వారీగా రొటేషన్ పద్ధతిలో చిన్న రైతులు అందరికీ యూరియా పంపిణీ చేయడం జరుగుతుంది.పాలకుర్తి మండలం లోని ఎల్కలపల్లి, కన్నాల మరియు బామ్లనాయక్ తండా గ్రామాల కు యూరియా పంపిణీ చేసాము అని పేర్కొన్నారు.మన పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లి,కన్నాల మరియు బామ్లనాయక్ తండా గ్రామ రైతులకు 20 టన్నులు యూరియా పిఎసిఎస్ కన్నాల కేంద్రం నందు ఎల్కలపల్లి క్లస్టర్ ఏఈఓబి . శశిధర్ సన్న చిన్న కారు రైతులకు యూరియా సాఫీగా పంపిణీ చేయడం జరిగింది.450 బ్యాగులు రాగా రైతులను వరుస క్రమంలో నిల్చోబెట్టి సాయం త్రం వరకు 255 మందికి పంపిణీ చేశాము, అందని 52 మంది రైతులకు టోకన్లు ఇచ్చామని వారికి గురువారం పంపిణీ చేస్తాము మరియు పంపిణ ప్రక్రియను ఏఓ బండి ప్రమోద్ కుమార్,ఏఎస్ఐ సత్యనారాయణ పర్యవేక్షించారు.

## ఘనంగా వెలిచాల ప్రజా కార్యాలయ గణేష్ నిమజ్జనం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన వెలిచాల రాజేందర్ రావు..కలెక్టర్ సిపి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 2 :** వెలిచాల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని కొత్తపల్లి చెరువులో మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలాం ఇతర అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని కార్యాలయ సిబ్బంది కొత్తపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.అనంతరం వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో గణపతిని ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. మంగళవారం రోజు వైభవంగా విగ్రహాన్ని నిమజ్జనం చేశామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు నాది కౌన్సిలర్లు, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 02 :** భారీ వర్షాల నేపథ్యం లో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు,పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.ఇటీవల భారీ వర్షాలు,వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళ వారం పరిశీలించారు.నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది.రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు,విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,పనులు వేగంగా పూర్తి చేసి నీటి,విద్యుత్ లైన్లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు.రైతులు ,ప్రజలు,మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఇక్కడ గంభీరావు పేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ,సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు,తహసిల్దార్,ఎంపీడీఓ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్త ఉండాలని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, గోదావరిఖని, శారదా కాలనీ లోని గవర్నమెంట్ పీజీ కాలేజీ లో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని,మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్ మరియు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బ్రతికే ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ ఆయన సేవలను వారు కొనియాడారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు మండలంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఆయన అటువంటి మహానుభావులు ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం,వైస్ ప్రెసిడెంట్ గుండ్రాడి రామిరెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్ రెడ్డి,కదిరే శ్రీనివాస్‌గౌడ్, రవీందర్ గుప్తా,మేండే శ్రీనివాస్ యాదవ్, షకీల్,సూడిది రాజేందర్,మొగుళ్ళ మధుయాదవ్‌లు వైస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎల్లారెడ్డిపేటలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా,రాస్తారోకో

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 02 :** కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సి బి ఐ కి లేఖ ఇవ్వడాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పై బైఠాయించి రాస్తారోకో తో ధర్నా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టిన ఆందోళనతో సిరిసిల్ల కామారెడ్డి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతి రేకంగా నినాదాలు చేశారు.దీంతో ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్లతో ధర్నా చేస్తున్నబి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను ధర్నా విరమించాలని కోరిన వారు వినక పోవడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావును, ఫ్యాక్స్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి లను అదుపులోకి తీసుకున్నారు.



## బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో బియ్యం మరియు నిత్యవసర సరుకులు మంగళవారం అందజేశారు.కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని రామ్ నగర్లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన చీటి వినోద్, వయసు 33సం.రాలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్ కన్నూరి నగేష్, కుక్క ప్రసాద్, మట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి క్రేన్ కొరకు వినతి పత్రం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్లో ఈనెల 5 గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేను ఏర్పాటు చేయాలని ఆర్జీ3 జీఎం సుధాకర్ రావు ఆదేశాల మేరకు కార్యాలయంలో ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్రావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది.కాగా ప్రతి సంవత్సరం 100కు పైగా గణేశులను వివిధ గ్రామాలైన గుండారం, జూలపల్లి ,కమాన్ పూర్, కల్వచర్ల ,సబితం , రంగాపూర్, సెంటినరీ కాలనీ,8 కాలనీ నాగారం పీరా పల్లి గ్రామాల నుండి నిమజ్జనం చేయనున్నారు.40 టన్నుల క్రేన్ ను ఏర్పాటు చేయాలని నిమజ్జన కమిటీ సభ్యులు జీఎం సుధాకరరావును కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు.గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, నాయకులు పిడుగు శంకర్ వడ్లకొండ శంకర్ కారోబార్ భీమరాజు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురిని మంగళవారం ఘనంగా సన్మానించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు సగర సంగం అధ్యక్షుడు రేవల్లి శంకర్ ను సుభాష్ యూత్ అధ్యక్షుడు రేవల్లి శివ లను అలాగే ఉపాధ్యక్షుడు విజయ్ లను గణపతి సన్నిధానంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామ్ చరణ్ గౌడ్ గట్టు సతీష్ రేవల్లి ముండయ్య పొన్నం సతీష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 02 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక మానేరు వాగు నుంచి ఏలాంటి అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి, ట్రాక్టర్స్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్ఐ మాట్లాడారు.అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహమ్మద్ ప్రవక్త గౌరవం ముస్లింలకు ప్రాణం కంటే విలువైనది

**-ఈనెల 19, 20, 21వ తేదీలలో సర్కస్ గ్రౌండ్లో ఎక్స్ పోకుకు తరలిరండి**
**-జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్**



**కరీంనగర్, సెప్టెంబర్ 02 :** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త గౌరవం యావత్తు ముస్లిం లందరికీ ప్రాణం కంటే విలువైనదని, మహమ్మద్ ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సూహైబ్ అహ్మద్ ఖాన్ అన్నారు.మంగళవారం రబిఉల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్స వాల సందర్భంగా నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జల్సా సిరతున్నబి ఆధ్యాత్మిక సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్, మంకమ్మ తోట ఏరియా అధ్యక్షుడు మహమ్మద్ ఖైరుద్దీన్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు.ఈ జన్మ దిన మాసరోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష మందిని కుల మతాల కతీతంగా కలిసి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ఆయన జీవితంలో చేసినటువంటి మంచి కార్యక్రమాలను యావత్తు సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులుగా చేయడమే జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశమని ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం తో పాటు అన్ని మండలా కేంద్రాలలో, మేజర్ గ్రామపంచాయతీలలో,మున్సి పల్ ఏరియాలలో కలియతిరిగి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను యావత్తు మానవులందరికీ వివరిస్తామని చెప్పారు. ఎవరు అంగీకరించినా, అంగీకరించక పోయినా మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకే ప్రవక్త కాదని, యావత్తు మానవులందరి కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్ పంపించిన ప్రవక్త అని వివరించారు.సెప్టెంబర్ 19,20, 21తేదీలలో నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే మైదానము సర్కస్ గ్రౌండ్లో మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస ఉత్సవాలకు సంబంధించి ఎక్స్ పో-2025ను నిర్వహిస్తున్నట్లు ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతా మన్నారు.చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షునితో పాటు,రాష్ట్ర అధ్యక్షుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈఆధ్యాత్మిక సదస్సులో పిఆర్వో మహమ్మద్ రఫీ ఖిరాత్ కలాం చదువగా,దాదాపు 200మంది పైచిలుకు ఎంఐఎం నాయకులు, మాజీ కార్పొరేటర్లు హాజరై విజయవంతం చేశారు.సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర కమిటీ నాయకులు బర్కత్ అలీ, అతిఫ్ ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, నాయకులు అన్నేమల్ల సురేశ్, సాజిద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, తాజుద్దీన్,అబ్దుల్లా అసిమ్,కాజమ్ అలీఖాన్,అన్వర్ ఖాన్,ఇస్మాయిల్, సాజిద్ మాజిద్,రజాక్,షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్,షకిలోద్దీన్,ఇలియాజ్ ఫైజాన్, షెహరాజ్,షారుఖ్ పాల్గొన్నారు.






# ధర్మపురిలో బిఆర్ఎస్ పార్టీ నిరసన



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 2 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణ లను,కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐ కి అప్పగించడం నిరసిస్తూ మంగళ వారం ధర్మపురి పట్టణ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగపడే కాళేశ్వరం ప్రాజెక్టునులేని ఆరోపణలు చేసి రైతులకు సాగునీరు అందించ కుండా చేస్తున్నారని ఆరోపించారు. యాదావిదిగా కొనసాగించి రైతులకు సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఈ నిరసనలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరీ రాజేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు మోగిలి శేఖర్,నాయకులు పాల్గ భీమయ్యా, గడ్డం మహిపాల్ రెడ్డి, ఇందరపు రామన్న, సంగి శేఖర్, స్తంబంకాడి మహేష్, అయ్యోరి వేణు, తరాల కార్తిక్, అనంతుల లక్ష్మణ్, సయ్యద్ అసిఫ్, నక్క రాజేందర్, బండారు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన

# రైతులను వెంటనే ఆదుకోవాలి



**చురకలు విలేకరి,కోరుట్ల,సెప్టెంబర్ 2 :** కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల భారీ వర్షాలతో తీవ్ర నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని, ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయడంతో పాటు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం అందిం చాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని ఆయన గుర్తుచేశారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కలెక్టర్ తక్షణం స్పందించి రైతులకు సహాయం చేయాలని కోరారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు,డ్రైనేజీ వ్యవస్థలను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎం.రఫీ,మహదేవ్, శ్రీనివాస్,రాజేందర్,సుమన్,రాజు,తెలుగు యువత నాయకులు ఎం.నదీమ్, జగదీష్, సిద్దు, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్లో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 02 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత కాంగ్రెస్ నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలివద్ద మంగళ వారం మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో మాజీసర్పంచ్ రాందేని కోటయ్య, మాజీఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, ఆలయ కమిటీ ధర్మకర్త బుద్దె రవి,నల్ల తిరుపతి,గుమ్ముల అజయ్, వనపర్తి గిరిధర్,అరెల్లి మల్లేష్, ఎనగందుల నరేష్,పంబాలరాజేందర్, బోరే మహేష్, కొమురయ్య, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాశిగామ పిఎస్లో "ఏక్ పేడ్ మాకే నామ్"



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళ వారం వన మహోత్సవ కార్యక్ర మం ప్రధానోపాధ్యాయులు ఎన్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఏక్ పేడ్ మాకేనామ్. మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పూల,పండ్లకు సంబందించిన 50మొక్కలను విద్యార్థుల చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో నాటించారు.మొక్కను నాటిన ప్రతి విద్యా ర్థి అట్టి మొక్కను పరిరక్షించాలని, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.కార్యక్రమంలోఉపాధ్యాయుడుమహేష్ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు బొప్పు తిరుపతి, గోపతి నరేష్,బర్పాటి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట

# చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించండి

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , సెప్టెంబర్ 02 :** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేటలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చెక్కర కర్మాగారాన్ని వెంటనే తెరిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాజీ మంత్రి ప్రభుత్వం నియమించిన ఫ్యాక్టరీ పునరుద్ధరణ సంఘం సభ్యుడు తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు మెట్టుపల్లి లో జీవన్ రెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు షుగర్ ఫ్యాక్టరీవెంటనే తెరిపించాలని తమ ప్రాంత రైతులు ఫ్యాక్టరీ కెపాసిటీ కి సరిపడా చెరకును పండించడానికి సిద్ధంగా ఉన్నారని కృష్ణారావు అన్నారు.

# నేత్రదానానికి సహకరించిన వారికి సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ మరియు హాస్పిటల్ ఆధ్వర్యంలో,నేత్రదానానికి సహకరించిన దాతల కుటుంబాలను, స్వచ్ఛంద సంస్థలను,కార్నియా సేకరించే సిబ్బందిని,డాక్టర్లను,కార్నియా వలన చూపు పొందిన వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో 2015లో సదాశయ ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షులు భీమనపల్లి పృథ్వీ రాజ్ అత్తను ఆడేపు సక్కుబాయి నేత్ర దానంతో స్ఫూర్తి పొంది ఫౌండేషన్ ఆర్గనైజర్




అయిన చింతకింది కనుకయ్యతో కలిసి గత 10 సంవత్సరాలలో సదాశయ ఫౌండేషన్ ద్వారా అవయవ శరీర నేత్ర దానాలపై చేస్తున్న కృషి వలన ఇప్పటి వరకు 56 నేత్రదానాలు చేపించి 112 మంది అంధులకు వెలుగునిపడం జరిగిందని అలాగే సదాశయ ఫౌండేషన్ చైతన్యంతో ఇప్పటి వరకు 150మంది వరకు నేత్రదానలు చేయుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారనీ అలాగే సదాశయ ఫౌండేషన్ తరపున నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న విశేష కృషిని కొనియాడుతూ అతిథులుగా విచ్చేసిన గౌరవ డాక్టర్ కళావతి బాయి (జాతీయ అంధత్వ నివారణ జాయింట్ డైరెక్టర్) మరియు గౌరవ శశిశ్రీ అడీషనల్ (డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ,వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్ కుమార్ గారు,కార్నియా ట్రాన్స్ ప్లాంట్ సర్జన్స్ డాక్టర్ నయన,పృథ్వీరాజ్ మరియు కనుకయ్యలను సత్కరించి అభినందనలు తెలిపారు.

# పుస్తకాల వినాయకుడు

## -విద్యకు వన్నె తెచ్చిన వినూత్న ప్రతిమ

**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 2 :** కోరుట్ల పట్టణంలోని చిన్నతోటవాడలో యువసేన లైన్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన ప్రత్యేక వినాయక ప్రతిమ – పుస్తకాల వినాయకుడు అందరినీ ఆకర్షిస్తోంది. జ్ఞానానికి ప్రతీక అయిన వినాయకుడిని పుస్తకాల మోతితో ప్రతిష్టించడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచి, విద్యను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రూపొందించిన ఈ వినూత్న విగ్రహం అందరినీ ఆకట్టుకుంటోంది. వినాయక చవితి సందర్భంగా సాంప్రదాయ ఆధునిక కాంసెప్టతో విగ్రహాలు ఏర్పాటవుతున్న తరుణంలో, పుస్తకాల వినాయకుడు విశేషంగా పేరు తెచ్చుకుంటోంది. విద్యార్థులు, యువత,




పెద్దలు అందరూ ఈ వినూత్న వినాయకుడిని చూసేందుకు తరలివస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యువసేన లయన్స్ సభ్యులు, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.

# కొత్త గనులు ఏర్పాటు చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** సింగరేణి సంస్థలో కొత్తగా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బత్తుల శంకర్ మరియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు జె సుధాకర్ డి జి ఎం ఎస్ సి ఐ ఎం డైరెక్టర్ ఉజ్వల్ తహ ను కోరారు. మంగళవారం గోదావరిఖనిలోని ఇల్లందు గెస్ట్ హౌస్ లో శంకర్ మరియు సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఉజ్వల్ తహను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణలో నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి గనులలో భద్రత ఎంతో కీలకమని తెలియజేశారు. నేడు సింగరేణిలో అధునాతన యంత్రాలతో పని నడుస్తోందని యువతకు సైతం ఉపాధి కల్పించాలని కోరారు. సింగరేణి సి & ఎండి బలరాం నాయక ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ వృద్ధి, పురోగతి చెందుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మరిన్ని నూతన గనులు ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి కల్పించిన వారవుతారని అలాగే నిరుద్యోగ సమస్య తీరుతుందని పేర్కొన్నారు.

## కల్లూరు రాయికల్ బ్రిడ్జిని

# పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్ 02 :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల మండలంలోని కల్లూరు రాయికల్ గ్రామాలను కలిపే కల్లూరు వాగుపై ఉన్న బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయి జల దిగ్బంధం అయ్యింది.సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మంగళవారం కల్లూర్ బ్రిడ్జిని పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బ్రిడ్జి దగ్గర పూర్తిగా గుర్రపు డెక్క నిండి పోయి వాగు నీరు బ్రిడ్జి పైనుండి ప్రవహిస్తుందని తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణారావు వెంట కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, జనార్ధన్, రసూల్, లక్ష్మణ్,తదితరులు వున్నారు.

# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ను స్వాగతిస్తున్నాం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 2 :** తెలంగాణ ఉద్యను నాయకుడిగా ప్రజలే ఊపిరిగా జీవిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ కవిత పార్టీని నష్టం కలిగించేలా చేసిన ఆరోపణల మేరకు బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉను పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం విలేకర్ల సమావేశంలో తుల ఉమ మాట్లాడుతూ 4.5కోట్ల తెలంగాణ ప్రజలకు పార్టీ నాయకత్వం వహిస్తూ 60లక్షల కార్యకర్తలతో సైన్యంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలనే కేసీఆర్ ఆలోచన పార్టీకి నష్టం కలిగించే ఎవరికైనా ఒకే చర్యలుఉంటాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం పార్టీ నాయకులతో సహా ప్రతిఒక్కరూ స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

# లైన్స్ క్లబ్ చైర్మన్‌కు ఘన సన్మానం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 2 :** కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ డాక్టర్ అరవింద ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర ధానాలను ప్రోత్సహించినందుకు గాను నిర్వహించిన సెమినార్లో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ కె శశి చేతుల మీద నుండి సత్కారం పొందారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు సదాశ య ఫౌండేషన్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో సదాశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి ప్రచార కార్యదర్శి వాసు కమాన్పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శంకర్ భీష్మాచారి చంద్ర మొగిలి పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**చురకలు విలేకరి గొల్లపల్లి,సెప్టెంబర్ 2 :** కాళేశ్వరంపై విచారణను సిబిఐకి అప్పగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, చంధోలి పాక్స్ చైర్మన్ వెంకట సూధవ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆవులు సత్యం,మాజీ ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, ఎరవేణి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు బాలాభక్తుల కిషన్,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఆవరి చందు, లింగారెడ్డి, మల్లారెడ్డి, అలిశెట్టి రవి, మారం రాజశేఖర్, నల్ల శ్యామ్, తూర్పటి రవి, అశోక్ రావ్, చిరంజీవి, భూమన్న, వెంకటి, జలుపతి, నగేష్, జలందర్, సత్తెన్న, కిరణ్, శోభన్ గౌడ్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి డిపోను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



**చురకలు విలేకరి, జగిత్యాల,సెప్టెంబర్ 2 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టిసి డిపోను మంగళవారం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమాన్ సందర్శించారు.ఈ సందర్భంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం అమలులో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.డిపో గ్యారేజీలు,పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ కవిత, ఎస్టిఐ శ్రీనివాస్, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.